dctelugu.com
# డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 11 ఆదివారం, అక్టోబర్ 2026







## విజయవాడ కనకదుర్గమ్మకు కరీంనగర్ పట్టు వస్త్రాల సమర్పణ

**కరీంనగర్ డీసీ**



దసరా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని విజయవాడ శ్రీ కనక దుర్గ అమ్మవారికి కరీంనగర్ చేనేత కళా కారులు రూపొందించిన పట్టు వస్త్రాలను శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పిం చారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి నాయకత్వం లో, దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రతినిధులు జి.వి. నాగేశ్వరరావు, శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం దంపతులు ఉత్సవాల 10 రోజుల కోసం ప్రత్యేకం గా చేతితో నేయించిన 10 పట్టు చీరలను ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మెతుకు సత్యం మాట్లాడుతూ... తమ పూర్వీకుల కాలం నుంచి వస్తున్న సాంప్రదాయాన్ని కొనసా గిస్తూ, ప్రతీ సంవత్సరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దుర్గమ్మ వారికి పట్టు వస్త్రాలు కానుకగా సమర్పిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికుల అత్యుత్తమ నైపుణ్యంతో తయారైన ఈ చీరలను నవరాత్రుల్లో అమ్మవారికి అలంకరించనున్నట్లు ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, నాయకులు వనం విశ్వనాథం, దుష్యంతల, బొల్ల శివశంకర్, రాపోలు సుధాకర్, బొద్దుల లక్ష్మణ్, గుర్రం శ్రావణ్ కుమార్, గుంటక రూప, మెతుకు మంజుల రాణి, పోరండ్ల శారద, నోముల రేఖ, చిన్నకోట్ల స్వప్న, గుర్రం విశ్వేశ్వర్ రావు, కర్నాటి విజయ్, కైరంకొండ ఉదయ్, మెతుకు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో హెచ్‌సీఏ మహిళా క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం

**కరీంనగర్ (డిజిటల్ న్యూస్):**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (HCA) ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని అలుగునూరు వీజేఆర్ క్రికెట్ గ్రౌండ్ మరియు అకాడమీలో 9 రోజుల మహిళల రెసిడెన్షియల్ క్రికెట్ శిక్షణ శిబిరం శనివారం వైభవంగా ప్రారంభమైంది. తెలంగాణ ప్రాంతంలో మహిళా క్రికెట్‌ను మరింత ప్రోత్సహించడం మరియు క్రీడాకారులకు ఉన్నత స్థాయి శిక్షణ అందించడమే ధ్యేయంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఈ క్యాంప్ కొనసాగనుంది. ఈ సందర్భంగా టీ20 గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ (KDCA) అధ్యక్షుడు అగం రావు హాజరై, నాలుగు జిల్లాల నుంచి ఎంపికైన 50 మంది మహిళా క్రికెటర్లకు సాదర స్వాగతం పలికారు.

**శిక్షణ బృందం (Coaching Staff):**

హెడ్ కోచ్: రాధాకృష్ణ
అసిస్టెంట్ కోచ్: పీబీ సాయి లేహా
ఫీల్డింగ్ కోచ్: అబ్దుల్ రహీమ్
ఫిజియోథెరపిస్ట్: దీక్షిత వల్లూరు

ఈ ప్రారంభోత్సవంలో అంతర్జాతీయ క్రికెటర్, హెచ్‌సీఏ మహిళా క్రికెట్ అభివృద్ధి విభాగం అధిపతి సునీత ఆనంద్, హెచ్‌సీఏ సీనియర్




ప్రతినిధులు రియాజ్ ఖురేషీ, మనసా దేవి, కేడీసీఏ ఉపాధ్యక్షుడు మహేందర్ గౌడ్, కార్యదర్శి మనోహర్ రావు, కార్యవర్గ సభ్యులు అజిత్ రావు, విద్యాసాగర్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

dctelugu.com
డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 11 ఆదివారం, అక్టోబర్ 2026




# ‘పోలీస్ ఫ్లాగ్ డే’ సందర్భంగా విద్యార్థులు, యువతకు పలు పోటీలు: సీపీ గౌష్ ఆలం పిలుపు

**కరీంనగర్ (డీసీ తెలుగు):**
ఈ నెల 21న జరగనున్న ‘పోలీస్ ఫ్లాగ్ డే--2026’ను పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత, ఫోటోగ్రాఫర్లు మరియు పోలీస్ సిబ్బంది కోసం వ్యాసరచన, లఘు చిత్రాలు (షార్ట్ ఫిల్మ్స్), ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.పోలీసులు విధి నిర్వహణలో చేసే త్యాగాలు, సమాజ భద్రతలో వారి పాత్ర మరియు శాంతిభద్రతల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని సీపీ పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

### 1. వ్యాసరచన పోటీలు (Essay Writing)

12వ తరగతి వరకు:

మాధ్యమం: తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ (స్థానిక పోలీస్ స్టేషన్ స్థాయిలో).

అంశాలు: సైబర్ నేరాల నివారణలో పోలీసులు-పౌరుల పాత్ర, మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర, డ్రగ్స్‌కు దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలు.

డిగ్రీ మరియు ఆపై ఉన్నత చదువులు:



అంశాలు: సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడంలో నా పాత్ర.

### 2. లఘు చిత్రాల పోటీలు (Short Films)

అంశాలు: పోలీసుల సేవలు, ప్రజా భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన.

నిబంధనలు: గరిష్ఠంగా 3 నిమిషాల నిడివితో తెలుగు, ఉర్దూ లేదా ఇంగ్లిష్‌లో షార్ట్ ఫిల్మ్స్ రూపొందించవచ్చు.

ఎంపిక: జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ 3 చిత్రాలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తారు. విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తారు.

### 3. ఫోటోగ్రఫీ పోటీలు (Photography)

అంశాలు: పోలీసుల విధులు, ప్రజా రక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్-ప్రజా సంబంధాలు ప్రతిబింబించే స్పష్టమైన ఫోటోలు.

### ఎంట్రీలు సమర్పించేందుకు గడువు:

లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ ఎంట్రీలను సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో (SHO) ల ద్వారా అక్టోబర్ 20వ తేదీలోగా పోలీస్ కమిషనర్ కార్యాలయానికి అందజేయాల్సి ఉంటుంది. ఎంపికైన ఉత్తమ ఎంట్రీలను అక్టోబర్ 30 నాటికి అధికారిక పోలీస్ పోర్టళ్లలో అప్‌లోడ్ చేస్తారు.

# ఘనంగా ప్రారంభమైన ఎంగిలిపూలు బతుకమ్మ వేడుకలు

**పెద్దపల్లి (డీసీ తెలుగు):**
పెద్దపల్లి రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ లో బతుకమ్మ పూలపండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దసరా పండుగ విశిష్టతను, రావణ సంహారం వెనుక ఉన్న పురాణ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగను జరుపుకుంటామని తెలియజేశారు.ఇటువంటి పండుగ వేడుకలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు వారిలో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చని నిర్వాహకులు తెలిపారు.లి రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిరి శెట్టి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ కోశాధికారి నల్ల సతీష్ తోపాటు కమిటీ సభ్యులు డబుల్ బెడ్ రూమ్ మహిళలు చిన్నారులు యువతీ యువకులు పాల్గొన్నారు.

